నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

ఆదివారం 3 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 3, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 8

## మనుమరాళ్లతో కలిసి ఉల్లాసంగా గడిపిన మంత్రి సత్యవతి

# సరదా సరదాగా..

ఇన్ని రోజులు ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా గడిపిన మంత్రి సత్యవతి రాథోడ్ కాస్త రిలాక్స్ అయ్యారు. శని వారం మహబూబాబాద్ పట్టణంలోని తన ఇంట్లో తన మనుమరాళ్లతో సరదా గడిపారు. కార్యమ్స్, ఇతర ఆటలాడుతూ ఉల్లాసంగా గడిపారు.

- మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 2

8



మహబూబాబాద్ పట్టణంలోని తన ఇంట్లో మనమరాలితో క్యారమ్ ఆడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్



పట్టణంలోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో కుర్చీలు

# ఫలితాలు నేడే

## తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

- సర్వత్రా నెలకొన్న ఉత్కంఠ
- జిల్లాకేంద్రంలోని గురుకుల పాఠశాలలో లెక్కింపు
- కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్
- మహబూబాబాద్, డోర్నకల్‌కు వేర్వేరుగా గదుల కేటాయింపు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ
- ఉదయం 8గంటలకు లెక్కింపు ప్రారంభం

8




అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు గత నెల 30న పోలింగ్ నిర్వహించి, ఈవీఎంలను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో పటిష్ట పోలీస్ పహారా నడుమ భద్రపరిచారు. ఓట్ల కౌంటింగ్ కోసం అధికారులు అన్నీ సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రక్రియను ప్రారంభించనున్న అధికారులు, రెండు నియోజకవర్గాల కోసం వేర్వేరుగా గదులు కేటాయించారు. నియోజకవర్గానికి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గం ఓట్లను 21 రౌండ్లు, డోర్నకల్ నియోజకవర్గం ఓట్లను 19 రౌండ్లలో కౌంట్ చేయనున్నారు. ఓట్ల లెక్కింపు కోసం అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో 87.71శాతం, మహబూబాబాద్ నియోజకవర్గంలో 82.34శాతం పోలింగ్ నమోదైంది. కాగా తుది ఫలితంపై సరత్రా ఉత్కంఠ నెలకొంది.

- మహబూబాబాద్, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ)



స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీసుల పహారా

## విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

- చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి
- డీఈవో రామారావు

3



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో రామారావు

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సరిత

3




నర్సింహులపేట మోడల్ స్కూల్‌లో మాట్లాడుతున్న తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత